


# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

శనివారం 05-07- 2025

4 పేజీలు




# కలిశెట్టి పావనికి గోల్డ్ మెడల్




## కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రథమ స్థానం

## గవర్నర్ నజీర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న పావని

**కాకినాడ జూలై 14 (మనం ప్రతినిధి ) :** అత్యుత్తమ ప్రతిభతో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బీసీ ఎస్ కాకినాడ శాఖ ప్రథమ స్థానం సాధించినందుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని స్థానిక పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జున రావు ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన కలిశెట్టి పావని అందుకున్నారు. జేఎన్టీయూ యూనివర్సిటీ కాకినాడ కి చెందిన పొట్టి శ్రీ రాములు చలువాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాల లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ సి ఎస్ ఈ 2023-24 ( ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సైబర్ సెక్యూరిటీ బ్లాక్ చైన్ టెక్నాలజీ ) బీసీస్ కాకినాడ శాఖ కి గాను ప్రథమ స్థానం సాధించినందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కలిశెట్టి పావనికి గోల్డ్ మెడల్ తో సత్కరించారు. గోల్డ్ మెడల్ అందుకున్న పావని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు విద్యని అభ్యసించి రాణించాలని కాలేజీ ప్రొఫెసర్లు పేర్కొన్నారు. బంగారు పతకాన్ని పొందిన పావని మాట్లాడుతూ అత్యున్నతమైన గోల్డ్ మెడల్ సాధించటానికి సహకరించిన తల్లి దండ్రులకు, కళాశాల లో గురువులు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జంగారెడ్డిగూడెంలో వంగవీటి జయంతి



జంగారెడ్డిగూడెం రూరల్ జులై 4 (మనం న్యూస్) :జంగారెడ్డిగూడెంలో వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలు నిర్వహించారు ఆయన అభిమానులు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం కృషి చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో నరేష్ పవన్ ప్రసాద్ మెట్ట ప్రాంతం కాపు నాయకులు అభిమానులు వివిధ పార్టీల నాయకులుభారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో మరిన్ని మెరుగైన సేవలు.....

## ఆసుపత్రి నూతన భవన పనులను పరిశీలించిన మంత్రి రామానాయుడు.



**పాలకొల్లు, జూలై 4,మనం ప్రతి నిధి** పాలకొల్లులో ఇమిడి సత్యనారాయణ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో కార్పొరేటర్ స్థాయికి మించి మెరుగైన వైద్య సేవలు అందుతాయని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను ఈసీఎల్ సంస్థ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో 50 పడకల ఆసుపత్రి ను వంద పడకల స్థాయికి పెంచడంతోపాటు నూతన భవనానికి 12.60 కోట్లు నిధులు తీసుకువచ్చానన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రెండేళ్లలో పూర్తి కావలసిన పనులు ఐదేళ్లలో పూర్తికాకపోగా జరిగిన పనులు పూర్తిగా నాశరకంగా జరిగాయని, ప్రారంభోత్సవం జరగకముందే బీటలు తీసి వర్షం నీరు సైతం లీక్ అవుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ఆ పనులను సరి దిద్దుతూ త్వరలో ప్రారంభం జరుపుకునేలా పనులను వేగవంతం చేశామన్నారు. అందులో భాగంగా ఈసీఎల్ సంస్థను సి ఎస్ ఆర్ నిధులు మంజూరు కోరగా పనులు పరిశీల నిమిత్తం సంస్థ ప్రతినిధులు వచ్చారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ యర్రా మాధురి, నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రాష్ట్ర కార్యదర్శి పిచ్చెట్టి బాబు పట్టణ అధ్యక్షులు జీవీ మల్లంపల్లి పకీర్ బాబు బిరుదుకోట సామ శేఖర్ కర్నేన నాయుడు పొట్నూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' ట్రైలర్ ఆవిష్కరణ

## జనసేన శ్రేణుల, మెగా అభిమానుల సంబరాలు!

**రాజమహేంద్రవరం, జులై 3, మనం న్యూస్ :** రాజమహేంద్రవరం నగరంలో జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నటించిన ప్రతిష్టాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక సాయి కృష్ణ థియేటర్లో అనుశ్రీ సినిమా అధినేత శ్రీ అనుశ్రీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకను ఉత్సాహంగా జరుపుకున్నారు. పవన్ కళ్యాణ్ ట్రైలర్ విడుదల సందర్భంగా థియేటర్ పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. అభిమానుల కోలాహలం, "జై పవన్ కళ్యాణ్" నినాదాలతో సాయి కృష్ణ థియేటర్ మార్మోగిపోయింది. అభిమానులు కేరింతలు, ఈలలతో తమ అభిమాన నటుడి కొత్త సినిమా ట్రైలర్‌ను స్వాగతించారు. ఈ సందర్భంగా అనుశ్రీ సినిమా అధినేత అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ, ఈరోజు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సినిమా హరిహర వీరమల్లు ట్రైలర్ సూపర్ సూపర్ హిట్ అని పేర్కొన్నారు. ఈ సినిమా జూలై 24న విడుదలవుతున్న శుభసందర్భంగా సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుందని ఆయన పేర్కొన్నారు. జనసేన కార్యకర్తగా తాను మొదలుపెట్టిన ప్రస్థానం ఇప్పటికీ అదే అభిమానంతో కొనసాగుతుందని, మెగా కుటుంబం పట్ల అపారమైన గౌరవం, అభిమానంతో అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విడుదలవుతున్న సినిమా కావడంతో 'హరిహర వీరమల్లు' ట్రైలర్‌కు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# గొల్లప్రోలులో అధిక ధరలకు వరి విత్తనాలు విక్రయాలు

## పట్టించుకోని వ్యవసాయశాఖ అధికారులు

**గొల్లప్రోలు, జూలై 4, మనం న్యూస్:** మండల కేంద్రమైన పట్టణ గ్రామీణ ప్రాంతాలలో తొలకరి వరినారు మడులు వేసేందుకు ఈనెల జూలై2.3.తారీకులనుండి గొల్లప్రోలు మండలంచే బ్రోలుమల్ల వర0 చందుర్తి గొల్లప్రోలుసీతా నగరం.లక్ష్మీపు రం ఏలేరు.పిబిసిఆయకట్టు రైతులు ఖరీఫ్ సీజన్ పనులుఇప్పటికే ప్రారం భించారు. వివరాల్లోకి వెళితే గొల్లప్రోలు మండలంలో 35 నుండి 37 వ్యవసాయ విత్తనాలు పత్తి మినుము వరి దుకాణాలలోఅమ్మకాలుజరుగు తున్నసంగతి తెలిసిందే ఇక్కడే వీడని చిక్కుముడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని సంకల్పంతో రైతులకు ఎన్నో పథకాలనుఅమలు పరుస్తుంటే ఇక్కడ విత్తనాల పురుగు మందులవ్యాపారులు. రైతులు పండించే ధాన్యానికిసాధన బి పి టి ఆర్జల్ బయో సాంబ లాంటి పేర్లు పెట్టి వ్యాపారులు అన్నదాతలను అడ్డగోలుగా దోచుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి గొల్లప్రోలు పట్టణం విత్తనాల పురుగు మందు వ్యాపారులు 100 కేజీల విత్తనాల ప్యాకెట్లు అంటే క్వింటా వరి విత్తనాలబస్తా 8000. నుండి 12000. వేలు ధర పలికిస్తుంటే.నిరో ధించాల్సిన యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న విమర్శలు రైతుల నుండి వినిపిస్తున్నాయి 10 కేజీల ధాన్యం ప్యాకెట్టు 1200 నుండి 1250 కి పురుగు మందులు విత్తనాల వ్యాపారులుఅమ్మిసొమ్ము చేసుకుం టున్నారని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అన్నదాతలు అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నామని అన్నారు రైతు పరిస్థితి కొనబోతే కొరివి అమ్మ పోతే అడవిలా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గొల్లప్రోలుమరి కొంతమం దిపురుగుమందులువిత్తనాల వ్యాపా రులు నకిలీ విత్తనాలను అంటగట్టి కోట్లకు కోట్లు ఆస్తులు కూడాపెట్టుకుంటే దేశానికి పిడికెడు అన్నంపెట్టే రైతులు గిట్టుబాటు ధరకు ధాన్యం కొనే నాధుడులేకఅప్పులు పాలవుతున్నా మని రైతులుఆవేదన చెందుతున్నా రు.దీనిపైగొల్లప్రోలులో సాగుతున్న నకిలీ పురుగు మందులు అధిక ధరలకు విత్తనాల విక్రయాల దోపిడీపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి నిలిపి ధరలు నియంత్రించే దిశగా చర్యలు చేపట్టి రైతులనుఆదుకోవాలనిగొల్ల ప్రోలు. రైతులు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్. కోరారు.



# జీ తెలుగు సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం..

## సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు!

**అమరావతి, జూలై 4 మనం న్యూస్ :** ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టులతో సాగే సీరియళ్లను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ను అందించేందుకు సిద్ధమైంది. ఆకట్టుకునే కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి'. కుటుంబ బాధ్యతలు, ప్రేమ, త్యాగం వంటి భావోద్వేగాలతో అల్లుకున్న కథతో రూపొందుతున్న 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం, సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు, మీ జీ తెలుగులో! ఆటో విజయశాంతి సీరియల్ కథ కుటుంబ బాధ్యతలు, బంధాల చుట్టూ అల్లుకున్న కథతో రూపొందుతోంది. చెల్లెల్లను ప్రేమగా పెంచుకునే రజినీకాంత్(అలీ రెజా) ఓ ప్రమాదంలో చనిపోవడంతో కథ మొదలవుతుంది. అన్న బాధ్యతలను నెరవేర్చేందుకు ఆటో డ్రైవర్గా మారుతుంది విజయశాంతి(వర్షిణి). అన్న చావుకి కారణమైన వాళ్లపై పగ సాధించాలనుకుంటుంది దుర్గ(సాంద్ర). అనుకోకుండా విజయశాంతి జీవితంలోకి వస్తాడు చిరంజీవి(స్వామి). తల్లిని కోల్పోయి, తండ్రి ప్రేమకు నోచుకోని చిరంజీవి, విజయశాంతి మనసు ఎలా గెలుస్తాడు? తన అన్న చావుకి ప్రతీకారం తీర్చుకునేందుకు దుర్గ ఏం చేయబోతోంది? అనే విషయాలు తెలుసుకోవాలంటే సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే ఆటో విజయశాంతి సీరియల్ని తప్పకుండా చూడండి! కుటుంబ నేపథ్యంలో రూపొందుతున్న ఈ ధారావాహికలో స్వామి, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, అలీ రెజా, సాంద్ర, సంధ్య, రాజేష్, నిహాల్, మహర్షి రాఘవ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఆటో విజయశాంతి సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైంది. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఆటో విజయశాంతి సీరియల్ మీరూ తప్పక చూడండి!




# చిన్నజగ్గంపేటలో పర్యటిస్తున్న పిఠాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దంపతులు

**గొల్లప్రోలు జూలై 4 మనం న్యూస్ :** గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేట గ్రామంలో శుక్రవారం పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్య ప్రకాష్ దంపతులు పిఠాపురం జనసేన పార్టీఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస రావు సూచనలు మేరకు జనసేన పార్టీ నాయకులు చైర్మన్ దంపతులు చిన్న జగ్గంపేట గ్రామాన్ని సందర్శించి అక్కడ రైతుసమస్యలనుగ్రామఅభి వృద్ధి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పిఠాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్య ప్రకాష్ దంపతులు ఇలా మాట్లాడారు మారుమూల గ్రామమైన చిన్నజగ్గంపేటలో అభివృద్ధి ఎక్కడ కానరావడం లేదన్నారు రాష్ట్రంలో సుమారు 70 సంవత్సరాలపాటుఅనేకరాజకీయ పార్టీల నాయకులు పిఠాపురాన్ని ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతూ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పిఠాపురం నియోజకవర్గంలో పల్లె పల్లెకు జనసేన పార్టీ బృందం పర్యటిస్తూ ప్రజా సమస్యలను రైతు సమస్యలను కుంటుబడినఅభివృద్ధిని పునః ప్రారం భించేందుకే పల్లె గ్రామాల సందర్శనని చైర్మన్ దేవి సూర్య ప్రకాష్ దంపతులు తెలియపరిచారు. చిన్న జగ్గంపేటలో ఇంటింటావీధి వీధినాతిరిగినఅభి వృద్ధి కనిపించలేదన్నారు ఎక్కడ చూసినా మట్టి రోడ్లు గుంతలతో కూడినపుంత మార్గాలు కనిపించా యన్నారు. చిన్నజగ్గంపేట సమస్యలు ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ద్వారా మన పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్ళటం జరుగుతుందని జనసేన పార్టీ బృందం ప్రజలకు తెలియపరుస్తూ గ్రామాభివృద్ధి రైతు సమస్యల పరిష్కారం దిశగా కుటమీ ప్రభుత్వం ప్రణాళికలు అమలు పరుస్తుందని చిన్న జగ్గంపేట ప్రజలకు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి మొగలి అప్పారావు శెట్టి బలిజ సంఘం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పెంకె జగదీష్ జనసేన పార్టీ నాయకుడు గంజి గోవిందు జనసేన పార్టీ సీనియర్ నాయకులుబసాచిట్టిబాబు బస్స రాజా పెద్ది రెడ్ల శ్రీను మామిడాల సూరిబాబు జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మాధురి విద్యాలయాల అధినేత కడారి తమ్మయ్య నాయుడు తలారి శ్రీనివాసు పేకేటి సుబ్రహ్మణ్యం సారీ పిల్లి వెంకటరమణ పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్దలు పెత్తందారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






# ఘనంగా వంగవీటి మోహన్ రంగా 78వ జయంతి ఉత్సవాలు

## నివాళులు అర్పించిన కాపు ఉద్యమ నేత, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ.

## పేదలకు పండ్లు దుప్పట్లు అందజేత.

**రావులపాలెం జూలై 04 మనం న్యూస్.** పేదల పెన్నిధి మోహన రంగాకి నివాళులు అర్పించిన నాయకులు అభిమానులు. పేద ప్రజల గుండె చప్పుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విజయవాడ మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహన రంగా 78వ జయంతిని పురస్కరించుకుని రావులపాలెంలో శుక్రవారం శ్రీ కృష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షులు సీనియర్ రాజకీయ నాయకులు నందం వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాపు ఉద్యమ నేత, తెలుగురైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి, అనపర్తి నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు ఆకుల రామకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని రావులపాలెంలోని అమలాపురం వెళ్లే రోడ్డులో ఉన్న వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆకుల. నందం, చేతులు మీదుగా నిరు పేదలకు వృద్దులకు దుప్పట్లు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వంగవీటి మన మధ్య భౌతికంగా లేకపోయిన నిత్యం ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా బ్రతికే ఉన్నారన్నారు. పేదల ఇళ్ల పట్టాల కోసం అలుపెరుగనిపోరాటం చేసి అమరణ దీక్షకు పూనుకుని సమాజం కోసం పోరాడని ప్రజా నేత మోహన రంగా అని ఆకుల అన్నారు. జనం కోసమే నేను ఉన్నానంటూ ముందుకొచ్చిన ఆయన సంకల్పాన్ని ప్రజా ఆదరణ ఎదుగుదల చూసి ఓర్వలేని కొందరు ఆయన్ని పొట్టనపెట్టుకున్నారన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం సాగించిన మహనీయుడు వంగవీటి చరిత్రలో నిలిచిపోయారన్నారు సమాజంలో పేద ప్రజల కోసం నిలబడ్డ ఆయన చరిత్ర గురించి నేటి యువత తెలుసుకుని ప్రజా సేవలో మంచి మార్గంలో ముందుకు సాగుతూ రంగాను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన నందం సత్యనారాయణను సంఘం పెద్దల్ని యువతను రామకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో సాధనాల శ్రీనివాస్ (నెంబర్ వన్ శ్రీను), నందం సూర్యనారాయణ ( సూరిబాబు), సిద్దిరెడ్డి శ్రీనివాస్, విళ్ళ రాము, పసుపులేటి రాధాకృష్ణ, కోట చంద్రశేఖర్, అంబటి కిషోర్, గీదా వెంకటేష్, ఆకుల స్వామినాయిడు, గంధం వెంకటేష్, గుర్రాల మోహన్ పలువురు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.








# దక్షిణ భారతదేశంలో టొయోటా సర్వీస్ క్యాంపెయిన్

**గుంటూరు జూలై 4 మనం న్యూస్:** సర్వీస్, టైర్లు, ఉపకరణాలు, మరిన్నింటిపై అద్భుతమైన ఆఫర్‌లతో టొయోటా తమ 'అద్భుతమైన టొయోటా సర్వీస్ క్యాంపెయిన్'ను తీసుకురావటం ద్వారా మరింత విలువను జోడిస్తోంది. దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో ప్రారంభమైన ఈ కార్యక్రమం, వర్షాలకు మీ వాహనాన్ని సిద్ధం చేయడం, ఇంటీరియర్‌లను రిఫ్రెష్ చేయడం, టైర్, బ్యాటరీ తనిఖీలతో సజావుగా ప్రయాణించేలా చూసుకోవడం ద్వారా మిమ్మల్ని ఈ వర్షాకాలంలో రోడ్డుపై సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించటానికి తోడ్పడుతుంది. టైర్, బ్యాటరీ పరీక్షతో 20-పాయింట్ల ఉచిత వాహన తనిఖీ, లేబర్ ఛార్జీలపై 10 శాతం వరకు తగ్గింపు, టి గ్లోస్ మాన్సూన్ కేర్ ప్యాకేజీపై 10 శాతం తగ్గింపు, ఇంటీరియర్ క్లీనింగ్, విండ్‌షీల్డ్ పాలిష్, హెడ్‌ల్యాంప్ పునరుద్ధరణ, వాసన తటస్థీకరణను ఈ క్యాంపెయిన్ కలిగి ఉంటుంది. వర్షాకాలంలో సరైన దృశ్యమానత, పరిశుభ్రత, సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది, టైర్లు, బ్యాటరీలపై ఆకర్షణీయమైన ఆఫర్‌లు లభిస్తాయి. ఈ కార్యక్రమం దక్షిణ భారతదేశంలో ఈ నెలాఖరు వరకు కొనసాగుతుంది.




# కాలిఫోర్నియా బాదంతో చర్మాన్ని పోషించుకోండి



**గాంధీనగర్ జులై 4 మనం న్యూస్:** ఈ సంవత్సరం, ప్రపంచ చర్మ ఆరోగ్య దినోత్సవం, "చర్మ ఆరోగ్యం లేకుండా ఆరోగ్యం లేదు" అనే నేపథ్యంతో నిర్వహించబడుతుంది. సంపూర్ణ ఆరోగ్యంలో చర్మం యొక్క ప్రాధాన్యతను ఇది నొక్కి చెబుతుంది. ఇప్పుడు బాహ్య చర్మ సంరక్షణ చర్యలకు మించి చర్మ ఆరోగ్యం ఉంది. ఇది లోపలి నుండి, మన రోజువారీ ఆహార ఎంపికలతో ప్రారంభమవుతుంది చర్మానికి అనుకూలమైన ఆహారాలతో సహా విటమిన్ ఈ, ఆరోగ్యకరమైన కొవ్వులతో సమృద్ధిగా ఉన్న కాలిఫోర్నియా బాదం వంటి ఆహారాలు చర్మ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడంతో పాటుగా, ఉత్తమంగా కనిపించడానికి, అనుభూతి చెందడానికి సహాయపడతాయి. కాలిఫోర్నియా బాదం 15 ముఖ్యమైన పోషకాల యొక్క శక్తి కేంద్రం. వీటిలో చాలా వరకు చర్మ కాంతి, రంగును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

# ఆత్రేయపురం మండల డిప్యూటి ఎంపిడిఓగా డి.చిన్నఅబ్బులు

**ఆత్రేయపురం జూలై 4 మనం న్యూస్ :** ఆత్రేయపురం మండల డిప్యూటి ఎంపిడిఓగా డి. చిన్నఅబ్బులు శుక్రవారం విధుల్లో జాయిన్ అయ్యారు. ఈయన అల్లూరి సీతారామ రాజు జిల్లా, అడ్డతీగల మండలంలో పనిచేసి బదిలీపై ఆత్రేయపురం మండలం వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. మండల అభివృద్ధికి తన అనుభవాన్ని వినియోగించుకొని సమర్థవంతంగా సేవలు అందిస్తానని డిప్యూటీ ఎంపిడిఓ చిన అబ్బులు తెలియజేశారు.



# కూటమి పాలనలో అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు.



**ఆలమూరు జూలై 04 మనం న్యూస్.** కూటమి పాలనలో మన రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆలమూరు మండలం చెముడులంకలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసిపి హయాంలో పరదాల పాలన నడిచేదని కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన నడుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాల గురించి వివరించారు. నేరుగా ప్రజలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు. పొగాకు వ్యాపారులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తల్లికి వందనం పథకం దేశంలోనే చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఒకటవ తారీఖునే ఠంచనుగా పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, గ్రామాల్లో పరుగులు పెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇలా అన్ని అంశాల్లో కూటమిపాలన ప్రజల ఆదరాభిమానాలను పొందుతుందన్నారు.

# పేద ప్రజల గుండెల్లో మోహనరంగాకు శాశ్వత స్థానం

## కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు.





**ఆలమూరు జూలై 04 మనం న్యూస్ :** బడుగు, బలహీనవర్గాలు, పేద ప్రజల గుండెల్లో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా చిరస్థాయిగా నిలిచి ఉంటారని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రంగా 78వ జయంతి సందర్భంగా మడికి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్ రంగా విగ్రహాన్ని శుక్రవారం ఆయన, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# 9వ తేదీన ఉద్యోగులు కార్మికులు సమ్మెకు భారీ సంఖ్యలో పాల్గొనండి

## - సి ఐ టి యు.






**ఆచంట జూలై 4 మనం న్యూస్:** లేబర్ కోడ్ రద్దుకు ఉద్యోగ కార్మిక ల సమస్యల పరిష్కారానికి ఈనెల తొమ్మిదవ తేదీన సార్వత్రిక సమ్మెకు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు పిలుపునిచ్చింది శుక్రవారం స్థానిక కచేరి సెంటర్లో సిఐటియు మండల కన్వీనర్ వైట్ లో ఉషారాణి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సిఐటియు నాయకులు రాజా రామ్మోహన్ మాట్లాడుతూ మన భారతదేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం కార్మిక ఉద్యోగ రైతు రైతులకు లేబర్ కోడ్ ప్రవేశపెట్టిందని ఆ కోడ్ను తక్షణం రద్దు చేయాలని రాజా రామ్మోహన్ ధ్వజమెత్తారు లేబర్ కోడ్ అమల్లోకి వస్తే ఉద్యోగులు కార్మికులు రైతులు అంతా బానిసత్వంలోకి నెట్టబడతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంద సూరిబాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరే రామ్ ఆశా వర్కర్ల జిల్లా కార్యదర్శి దిగుపాటి జ్యోతి సిఐటియు నాయకులు ఈ మోహన్ రావు పిల్లి ప్రసాద్ కాకర వెంకటేశ్వర్లు దాసిరెడ్డి కోటేశ్వరరావు కేత నాగాంజనేయులు పారుపల్లి ఏసురత్నం తలుపురి బుల్లబ్బాయి తోటపల్లి సత్యనారాయణ నెక్కంటి కృష్ణమూర్తి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్విఎన్ శర్మ మైలే విజయలక్ష్మి గుత్తుల శ్రీదేవి మరియు ఆచంట సెక్టార్ అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలకు నిరంతర స్ఫూర్తి అల్లూరి

128వ అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకొని నర్సీపట్నంలో అల్లూరి కాంస్య విగ్రహం ఆవిష్కరించి, ఘన నివాళుల్పరించిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేష్

అనంతరం గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలోని అల్లూరి అమరవీరుల స్మృతివనంలో జయంతి వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు అనిత, కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, ఎంపీలు సీఎం రమేష్, అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తూహిన్ సిన్హా

అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ప్రజా ప్రతినిధులు. అల్లూరి ఆశయ సాధనకు కృషి చేద్దామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపు

అల్లూరి అసువులు బాసిన ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

అనకాపల్లి జిల్లాను టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామని హామీ



**నర్సీపట్నం, జూలై 4, మనం న్యూస్:** అల్లూరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి పురస్కరించుకొని మన్యం జిల్లా ముఖద్వారం నర్సీపట్నంలో క్షత్రియ సేవా సమితి ఏర్పాటు చేసిన 10 అడుగుల మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, తదితరులు శుక్రవారం ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలోని అల్లూరి అమరవీరుల స్మృతివనంలో జయంతి వేడుకల్లో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు అనిత, కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, ఎంపీలు సీఎం రమేష్, అప్పలనాయుడు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణణ్, ఎస్పీ తూహిన్ సిన్హా, తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తొలితరం స్వతంత్ర యోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.గిరిజన ప్రాంతాల్లో మహోద్యమం నడిపించి, ఆదివాసీల హక్కులు, దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి వీరోచిత పోరాటం చేశారని మంత్రి దుర్గేష్ అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని నేటి తరం యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి పని చేయాలన్నారు. అల్లూరి పుట్టిన ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరికి కట్టుబడి ఉండాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. పర్యాటక ప్రాంతంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి పని చేస్తానని హామీ ఇచ్చారు. అనకాపల్లి జిల్లాలోని పుణ్యక్షేత్రాలను, సందర్శనీయ ప్రదేశాలను కలుపుకొని సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామన్నారు. అల్లూరి సీతారామరాజు అసువులు బాసిన ఘాట్ సహా సమీప ప్రాంతాలన్నింటినీ అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ ప్రాంత అభివృద్ధి ద్వారా మాత్రమే అల్లూరికి అసలైన నివాళి అర్పించినవాళ్లమవుతామని మంత్రి దుర్గేష్ అన్నారు.

తెలుగుజాతి పౌరుషానికి ప్రతీక అయిన అల్లూరి సీతారామరాజు జయంతిని నేడు అన్ని ప్రాంతాల్లో అధికారికంగా నిర్వహించుకోవడంతో పాటు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. మన్యం ప్రాంతంలో గిరిజనులను సమీకరించి బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన ఘనుడు అని పేర్కొన్నారు.ఆయన పోరాట పటిమ, విప్లవ కార్యాచరణ అనితర సాధ్యమని తెలిపారు.పరాయి పీడనలో మగ్గుతున్న భారతావనికి స్వేచ్ఛా వాయువులు అందించేందుకు ప్రాణాలు త్యజించిన వారి ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని అన్నారు. ఈ క్రమంలో అల్లూరి సీతారామరాజు స్ఫూర్తి, చేసిన పోరాటాలు ఆదర్శమని తెలిపారు. గిరిజనుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అల్లూరి అన్నారు. గొరిల్లా యుద్ధరీతుల్లో ఆరితేరిన మహామనిషి అల్లూరి అన్నారు. అల్లూరి తాను బతకాలని అనుకుంటే బ్రిటీష్ వారికి దొరికేవాడు కాదని వివరించారు. తన ప్రజల మాన, ప్రాణాలను కాపాడటం కోసం తుపాకీకి గుండె చూపించి వీరమరణం పొందిన మహనీయుడు, త్యాగశీలి మన అల్లూరి అని పేర్కొన్నారు. ఆయన త్యాగనిరతిని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. అల్లూరి స్ఫూర్తి ఎంతో మంది నాయకులను తయారు చేసిందన్నారు. ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులకు అల్లూరి స్ఫూర్తి అని తెలిపారు. అతి చిన్న వయసులోనే సాయుధ పోరాటంలోకి అడుగుపెట్టిన అల్లూరి స్ఫూర్తిని యువత పుణికిపుచ్చుకోవాలని సూచించారు. రాజమహేంద్రవరంతో అల్లూరి అనుబంధాన్ని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. అల్లూరిపట్ల స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు ఉన్న అభిమానాన్ని చాటుకునే అభివృద్ధి కార్యక్రమానికి తాము సహకారం అందిస్తామన్నారు. అనంతరం ప్రసంగించిన స్పీకర్, మంత్రులు, ఎంపీలు అల్లూరి సీతారామరాజు గొప్పతనాన్ని, ఆశయాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా అల్లూరి స్మృతి వనం కోసం తమ సొంత నిధులు ప్రకటించిన ప్రజాప్రతినిధులను అభినందించారు. నిర్మాణాత్మకంగా అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు.







# ఐటీఐ విద్యార్థులకు నైపుణ్యంగల శిక్షణ అందించండి

- భవిష్యత్తులో ఐటీఐ విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు
- ఐటీఐ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- త్వరలో జిల్లాలో మరో ఐటీఐ ఏర్పాటుకు చర్యలు
- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)







విజయవాడ జూలై 4 మనం ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన జిల్లాల్లో ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని.. ఐటీఐ ఉద్యోగులు, సిబ్బంది సమర్థవంతమైన సేవలందించడం ద్వారా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐటీఐ మరియు డి ఎల్ టి సి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం నగరంలోని గురునానక్ కాలనీలో గల శుభలగ్న వేదిక ఫంక్షన్ హాల్ లో సంఘ అధ్యక్షులు పుట్టగుంట రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశినేని చిన్ని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 84 ఐటీఐ, డీఎల్టీసీలలో వేలాది మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారన్నారు. 700 మందికిపైగా అధ్యాపకులు, సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. ఐటీఐ కళాశాలల్లో శిక్షణ పొందిన ప్రతి విద్యార్థి ఉద్యోగావకాశం పొందేలా నైపుణ్యంగల శిక్షణను అందించాల్సిన అవసరముందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనేక పరిశ్రమలను ప్రోత్సహించనున్న నేపథ్యంలో ఉద్యోగావకాశాలు మెండుగా లభించే అవకాశముందన్నారు. విద్యార్థులకు సాంకేతిక, పారిశ్రామిక శిక్షణ అందించడంలో కళాశాలల మధ్య పోటీతత్వం పెరగాలని.. అప్పుడే నైపుణ్యవంతులైన విద్యార్థులను జాబ్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అందించగలుగుతామన్నారు. ప్రభుత్వానికి ఉద్యోగుల మధ్య స్నేహపూర్వకమయిన వాతావరణం నెలకొందని..ఈ పరిస్థితుల్లో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారికి అన్ని విధాలా న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు దృష్ట్యా కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని.. దశల వారీగా ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తోందన్నారు. ఐటీఐ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానన్నారు. త్వరలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి తిరువూరులో ఐటీఐ కళాశాలను ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు ఎంపీ శివనాథ్ తెలిపారు.

ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యారంగంలో ఐటీఐలకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని.. వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక, పారిశ్రామిక శిక్షణను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్జీవో అసోసియేషన్ అడుగులు ముందుకు వేస్తోందన్నారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నూతన ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వడం జరిగిందని.. ఉద్యోగుల మనోభావాలు, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు చెల్లించడంపై ప్రభుత్వం దృష్టిపెట్టేలా తమ ప్రయత్నాలను ముమ్మరం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వాన్ని ఉద్యోగులు కోరేది డిమాండ్లు పరిష్కరించమని కాదని.. ప్రభుత్వం వద్ద దాచుకున్న ఉద్యోగుల సొమ్మును చెల్లించమని మాత్రమే అడుగుతున్నామన్నారు. అదేవిధంగా కరవు భత్యం అనేది ధరల స్థిరీకరణబట్టి ప్రభుత్వాలు చెల్లించాల్సి ఉంటుందని.. సకాలంలో ప్రభుత్వం డీఏ చెల్లించాల్సి ఉంటుందని.. ఇప్పటికి నాలుగు విడతల డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని కనీసం రెండు డీఏలు అయినా ప్రభుత్వం ప్రకటించి ఉద్యోగులను ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. త్వరలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నారని.. ఆ సమావేశంలో ఉద్యోగుల డిమాండ్లతో పాటు ఐటీఐ ఉద్యోగులకు సంబంధించి పదోన్నతులు, కాంట్రాక్టు ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితి 58 నుంచి 62 ఏళ్లకు పెంచడం, జోన్ 1, జోన్ 2లో కొత్త ఐటీఐ కళాశాలలు నెలకొల్పాలని, ఉద్యోగుల మెడికల్ పెండింగ్ బిల్స్ చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఏటీవో పోస్టులను భర్తీ చేయాలని, ప్రాక్టికల్ మెటీరియల్‌కు బడ్జెట్ కేటాయించాలని, ఐటీఐ సూపరింటెండెంట్, ఎంప్లాయ్‌మెంట్ జేఈవో పోస్టుల్లో నెలకొన్న అసమానతలను తొలగించాలన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. అనంతరం ఇటీవల జేఏసీ ఛైర్మన్‌గా ఎన్నికైన ఎ.విద్యాసాగర్, డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా ఎన్నికైన డీవీ రమణలను .. పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ జాయింట్ డైరెక్టర్ జి.బాలసుబ్రహ్మణ్యం, ఏపీ గవర్నమెంట్ ఐటీఐ, డీఎల్టీసీ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.వెంకట రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి కె.రత్నరాజు, కోశాధికారి కేఎస్ శ్రీనివాసరావు, ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు డీఎస్ఎన్ రెడ్డి, వీవీ ప్రసాద్, పి.రమేష్, సిటీ అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్, రాష్ట్రంలోని వివిధ ఐటీఐ కళాశాలలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# మండలం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.....





మండలం వ్యాప్తంగా టీడీపీ అధ్యక్షుడు నాగు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటికీ.

ఏడాది పాలన, సూపర్ 6 అమలుపై ప్రజలకు ప్రత్యక్షంగా వివరణ

కరపత్రాలు పంచుతూ ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ

కూటమి పాలనలో వివక్ష లేకుండా పథకాలు అందుతున్నాయని ప్రజల హర్షం.

**కుక్కునూరు, జులై 4 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం అయిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మండలంలో తెదేపా అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరావు ( నాగు ) ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణంలో శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సంధర్భంగా నాగు మాట్లాడుతూ ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ నియోజకవర్గ పరిశీలకులు అనపర్తి వెంకట నారాయణ,క్లస్టర్ ఇంచార్జి కోటగిరి సత్యనారాయణ ,జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ, వెంకన్న బాబు,బీజేపీ కోశాధికారి వాడపల్లి లక్ష్మణాచార్యులు, , టిడిపి ఉపాధ్యక్షుడు మధుర వెంకట రమణ, ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, నాయకులు నరేంద్ర రాజు,మహిళా నాయకురాలు గరటం రమణ, బుయ్యనా అపర్ణ ,హసీనా బిజెపి కోశాధికారి వాడపల్లి లక్ష్మణాచార్యులు అధిక సంఖ్యలో ప్రజలు, మహిళలు తదితరులు పాల్గున్నారు.

# కుల మతాలకు అతీతంగా పేద ప్రజలకు సేవ చేసిన వ్యక్తి వంగవీటి.

- కూటమి నాయకులు.




**అచంట జూలై 4 మనం న్యూస్.** ఇందిరాగాంధీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నుండి కుల మతాలకతీతంగా పేద ప్రజలకు సేవ చేసిన వ్యక్తి వంగవీటి మోహన్రంగా అని ఆచంట నియోజకవర్గం కూటమి నాయకులు అన్నారు వంగవీటి మోహన్రంగా 78వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం జోహార్ వంగవీటి మోహన్ రంగ అంటూ కూటమి ప్రభుత్వ కార్యకర్తలు నాయకులు నినాదాలు చేశారు.

# భారీగా పోలీసులు మోహరింపు



కామవరపుకోటలో స్థల ఇవాదం

**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 4(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర ఆధ్వర్యంలో కామవరపుకోట రిజిస్టర్ కార్యాలయం సమీపంలో స్థల వివాదంపై శుక్రవారం ఉద్రిక్తత నెలకొంది ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు ఘర్షణ పెరగడంతో సమాచారం అందుకున్న జంగారెడ్డిగూడెండిఎస్పి రవిచంద్ర ఆధ్వర్యంలో భారీగా పోలీసులు మోహరించారు శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారుమరిత సమాచారం తెలియాల్సి ఉంది

# కూటమి ప్రభుత్వం తోనే సుపరిపాలన సాధ్యం

ఏడాది సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



**,జగ్గంపేట/ గం డేపల్లి జులై 4: మనం న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యేలా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని జగంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఆయన గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, చేయవలసిన కార్యక్రమాలు వివరిస్తూ ప్రజాభిప్రాయం తెలుసుకుంటూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రజల అభిప్రాయం లేని పాలన ఉండకూడదని. ప్రజల సమస్యలు విని, పరిష్కరించే ప్రక్రియకు ఇది మొదటి మెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు, రేషన్ పంపిణీ, విద్యుత్ సరఫరా, నీటి సమస్యలు తదితర అంశాలపై ప్రజల ఫిర్యాదులు స్వీకరిస్తామని విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధులు, మహిళలు, యువత అందరితో ముచ్చటించి వారి అభిప్రాయాలు నమోదు చేసుకుంటామని అన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం తమ పాలనలో ప్రజలను భాగస్వాములుగా చేర్చాలని సంకల్పించిందని అన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి, అధికారుల సమక్షంలో ప్రజల ఫిర్యాదులను నేరుగా విని, తక్షణ స్పందన ఇవ్వడం వల్ల ప్రభుత్వంపై ప్రజల నమ్మకం మరింత బలపడుతోందని జ్యోతుల నెహ్రూ ప్రజా సమస్యల పరిష్కారం నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, జాస్తి వసంత్, పాలచర్ల సత్యనారాయణ, సర్పంచ్ శిలా మంతుల వీరబాబు, దాపర్తి సీతారామయ్య, కోంద్రు అప్పలరాజు, ముంద్రు వాసు, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అందరూ తోడ్పడాలి



**పాలకొల్లు, జూలై 4,మనం ప్రతి నిధి :** ఎలమంచిలి మండలం కాజ జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 140 మందికి 10 వేల రూపాయలు విలువైన రాత పుస్తకాలు, పెన్నులను శుక్రవారం సాయంకాలం పాఠశాల ప్రాంగణంలో వాకర్స్ క్లబ్, పాలకొల్లు తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వం తో పాటు సమాజం కూడా తోడ్పాటును అందించాలని కోరారు. కార్యక్రమానికి పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు షేక్ పీర్ సాహెబ్ అధ్యక్షత వహించగా, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు జక్కం రాజు, వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, సభ్యులు జవ్వాజి కల్యాణ్, కర్రి కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలు, ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందించారు...

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితం నేటికి ఆదర్శప్రాయం

సర్పంచ్ చెట్టు బత్తుల సువర్ణ రాజు.



**పోడూరు జులై 4 మనం న్యూస్ :** మన్యం వీరుడు"అల్లూరి సీతారామరాజు జీవితం నేటికి దేశవ్యాప్తంగా ప్రజలందరికీ ఆదర్శప్రాయం అని పోడూరు గ్రామ సర్పంచ్ చెట్టుబత్తుల సువర్ణ రాజు,కొనియాడారు.శుక్రవారం అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని ముందుగా పోడూరు బస్టాండ్ సెంటర్లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహనికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సువర్ణ రాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన పోరాట స్ఫూర్తిని ఈ సందర్భంగా మనందరం గుర్తు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యం దోపిడిని ఎదుర్కోవడానికి గిరిజనలు, బలహీనులు,పేదవారుకు అండగా నిలిచి విప్లవ యోధులుగా తయారుచేసి 27 ఏళ్ల వయసులో కొయ్యూరు మండలంలో మే 7,1924న తెల్లదొర్లకు బందీ కాబడి వీర మరణం పొందిన సమర మహాయోధుడు అల్లూరి సీతారామరాజు అని తెలియజేసి. అల్లూరి సీతారామరాజు యొక్క గొప్పతనాన్ని కొనియాడారు.తదనంతరం కూటమి నాయకులు పలువురు మాట్లాడుతూ బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర ఉద్యమం సాధన విప్లవం తోనే సాధ్యమవుతుందని భారతదేశానికి చాటిన గొప్ప విప్లవ జ్యోతి సీతారామరాజు అని నేడు భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన యొక్క ఉద్యమ పోరాట స్ఫూర్తి మనందరికీ ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు,రుద్రరాజు వరహాలరాజు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రుద్రరాజు శివాజీ రాజు, మాజీ సర్పంచ్ కుసుమే మోసేను, వైఎస్ఆర్సిపి నాయకులు పోడూరి సాయిబాబా,జనసేన మండల ఉపాధ్యక్షులు తోలేటి వేణు, జనసేన గ్రామ అధ్యక్షులు బొక్క గణపతి, బిజెపి నాయకులు జవ్వాది నానాజీ, గుత్తుల వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పుచ్చకాయల రవి, సచివాలయం సెక్రటరీ ఫణీంద్ర రెడ్డి,విఆర్ఓ చలం,తదితరులు పాల్గొన్నారు.

# క్షత్రియుల దాతృత్వం, సేవా నిరతి స్ఫూర్తిదాయకం

### మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు,జూలై 4,మనం ప్రతి నిధి :** క్షత్రియుల దాతృత్వం, సేవ నిరతి అందరికీ స్ఫూర్తిదాయకమని, క్షత్రియులు అంటే సమాజంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకునేందుకు ముందుంటారని రాష్ట్ర జలవణరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో కాస్మోకల్చరల్, స్పోర్ట్స్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి డాక్టర్ రామానాయుడు ను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాస్మో కల్చరల్ క్లబ్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి నిమ్మల మాట్లాడారు. సమాజంలో విద్య, వైద్యం ముఖ్యమని ఆ దిశగా పేద ప్రజలకు సేవలందించడంలో వసుధ ఫౌండేషన్, చక్ర ఫౌండేషన్, తదితర ఫౌండేషన్లు క్షత్రియుల ఆధ్వర్యంలో సేవలందించడం అభినందనీయమన్నారు. తుఫాన్లు వంటి అత్యవసర సమయంలో కూడా క్షత్రియుల ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అత్యవసర సౌకర్యాలు అందుతున్నాయి అన్నారు. తమ ధర్మారావు ఫౌండేషన్ సేవలు కూడా క్షత్రియులు ఫౌండేషన్ ద్వారా అందే సేవలను స్ఫూర్తిగా తీసుకునే అందిస్తున్నట్లు తెలిపారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం పొందవచ్చునని సదుద్దేశంతో కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ క్లబ్ ద్వారా ఆల్ ఇండియా లెవెల్ లో టెన్నిస్ పోటీలు నిర్వహించడం చరిత్ర అన్నారు. నేడు స్కూల్లో ర్యాంకుల కోసం చూడడం తప్ప డ్రిల్ పీరియడ్లు కూడా అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. సంక్రాంతి పండుగలో స్వర్గీయ బుద్ధరాజు, రామరాజుల పేరుతో వాలీబాల్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.రామరాజు కాంశ్య విగ్రహం ను ఛాంబర్ కళాశాల





ప్రాంగణం లో ఏర్పాటు కు కృషి చేస్తానన్నారు.మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో క్షత్రియ ఫౌండేషన్లు తోడ్పడడం అభినందనీయమన్నారు. మాజీ ఎంపీ కను మూరి బాపిరాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే క్షత్రియ ధర్మం అని అన్నారు. ప్రజలకు సేవలు అందించడంలోనే తృప్తి ఉంటుందని. పాలకొల్లు క్షత్రియ కమిటీ యూనిటీగా ఉండడం అభినందనియమన్నారు. ప్రజల్లో మనిషిగా సేవలందిస్తున్న మంత్రి నిమ్మల గెలవాలని కోరుకున్నట్లు తెలిపారు. కాస్మో కల్చరల్ క్లబ్ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ క్రీడల ప్రోత్సాహం కోసం కల్చరల్ క్లబ్ ద్వారా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా, పేదలుకు కూడా సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. 158 మంది విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మలను ఘనంగా సత్కరించారు. మాంటిసోరి



స్కూల్, జూనియర్ కాలేజ్ అధినేత కె. వి కృష్ణ వర్మ స్వాగతం పలికిన ఈ సభలో గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,కోడి విజయభాస్కర్, పి బాబు, జీవి, ఉన్నమట్ల కపర్తి, పి రాంబద్ర రాజు,బోనం వెంకట నరసయ్య, జక్కంపూడి కుమార్, రంగరాజు, గొట్టుముక్కల శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలోని నాలుగు కార్మిక నియమావళి యొక్క సానుకూల కథనాలు

**విజయవాడ జూలై 4( మనం న్యూస్ ):** భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక సంకేతాలు - వేతనాల కోడ్, 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్, 2020, సామాజిక భద్రత కోడ్, 2020, మరియు వృత్తి భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్, 2020 - ఇప్పటికే ఉన్న 29 కార్మిక చట్టాలను ఏకీకృతం చేయడం మరియు సరళీకృతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ కోడ్‌లు భారతదేశ కార్మిక ప్రకృతి దృశ్యాన్ని అనేక సానుకూల అంశాలతో మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని ప్రశంసించబడ్డాయి: సరళీకృత సమ్మతి: బహుళ చట్టాలను ఏకీకృతం చేయడం ద్వారా, కోడ్‌లు సంక్లిష్టతను తగ్గిస్తాయి, వ్యాపారాలు, ముఖ్యంగా ఎంఎస్ఎంఈలు, నిబంధనలను పాటించడాన్ని సులభతరం చేస్తాయి. ఇది వ్యాపార-స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందిస్తుంది మరియు పెట్టుబడిని ప్రోత్సహిస్తుంది. సార్వత్రిక వేతన హామీ: వేతనాల నియమావళి అసంఘటిత రంగంలోని కార్మికులతో సహా అన్ని కార్మికులకు కనీస వేతనాలను సకాలంలో చెల్లించడాన్ని నిర్ధారిస్తుంది, న్యాయమైన పరిహారాన్ని ప్రోత్సహిస్తుంది మరియు వేతన అసమానతలను తగ్గిస్తుంది. మెరుగైన సామాజిక భద్రత: సామాజిక భద్రతా నియమావళి భవిష్య నిధి, భీమా మరియు వైద్య సంరక్షణ వంటి ప్రయోజనాలను గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ కార్మికులకు విస్తరిస్తుంది, గతంలో ఉపాధి పొందని శ్రామిక శక్తికి భద్రతా వలయాన్ని నిర్ధారిస్తుంది. మెరుగైన పని పరిస్థితులు: వృత్తి భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ మెరుగైన కార్యాలయ భద్రతా ప్రమాణాలు, ఆరోగ్య సౌకర్యాలు మరియు సంక్షేమ చర్యలను తప్పనిసరి చేస్తుంది, రంగాలలో ఉద్యోగుల శ్రేయస్సును పెంచుతుంది. పారిశ్రామిక సంబంధాల సౌలభ్యం: పారిశ్రామిక సంబంధాల నియమావళి స్థిర-కాల ఉపాధిని పరిచయం చేస్తుంది, వివాద పరిష్కారాన్ని క్రమబద్ధీకరిస్తుంది మరియు కార్మికుల హక్కులను యజమానుల వశ్యతతో సమతుల్యం చేస్తుంది, పారిశ్రామిక సామరస్యాన్ని మరియు ఉద్యోగ సృష్టిని ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారత: మహిళలు రాత్రి షిఫ్ట్‌లతో సహా అన్ని రంగాలలో తగినంత భద్రతా చర్యలతో, కలుపుకొని పనిచేసే ప్రదేశాలను ప్రోత్సహించడం ద్వారా కోడ్‌లు లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తాయి. శ్రామికశక్తి యొక్క అధికారికీకరణ: అసంఘటిత మరియు గిగ్ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనాలను విస్తరించడం ద్వారా, కోడ్‌లు భారతదేశ శ్రామిక శక్తిని అధికారికం చేయడం, ఎక్కువ ఉద్యోగ భద్రత మరియు సామాజిక భద్రతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. రక్షణలు. ఈ సంస్కరణలు భారతదేశ ఆర్థిక వృద్ధి మరియు కార్మికుల సంక్షేమం అనే దార్శనికతకు అనుగుణంగా ఉంటాయి, యజమానులకు వశ్యతను మరియు ఉద్యోగులకు మెరుగైన రక్షణలను సమతుల్యం చేస్తాయి. అయితే, ఈ ప్రయోజనాలను సాధించడానికి సమర్థవంతమైన అమలు మరియు అవగాహన కీలకం.

# ఫీజు రీయింబర్స్ మెస్ ఛార్జీలు.బాకాయలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వినతి



**పాలకొల్లు, జూలై 4,మనం ప్రతి నిధి :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఎన్. డి. ఏ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి బడుగు బలహీల వర్గాలకు.కుల వృత్తులు. చేతి వృత్తులు.సంచార జాతులు మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఫీజు రీయింబర్స్.మరియు మెస్ ఛార్జీలు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాం. రాష్ట్రంలో 90 % పైగా ఉన్న వెనుకబడిన తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని. కార్పొరేట్ విద్యా సంస్థల లో. విద్య సంవత్సరం పూర్తి అయిన వారికి విద్య సంస్థల వారు పూర్తిగా ఫీజులు చెల్లించాలని లేనిఎడలా విద్యార్థులకు వారికి సంబంధించిన సర్టిఫికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాబట్టే రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకున్న వెళ్ళి కేంద్ర ప్రభుత్వం నుంచి దశల వారీగా నిధులు సమకూర్చుకుని . పేద మధ్య తరగతి కుటుంబాలను ఆదుకోవాలి అని రాష్ట్ర విద్య శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ని కోరుకుంటున్నాము.కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు అమలు చేస్తున్న విద్య విధానం చాలా అభినందించ విషయం అని ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా యలమంచిలి మండల యం ఆర్ ఓ గ్రంథం పవన్ కుమార్ గారికి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గ అధ్యక్షులు పొన్న మండ ముత్యాల రావు. మండల మహిళ అధ్యక్షురాలు గుబ్బల దుర్గ రాజేశ్వరి. ఆలపాటి రవికుమార్. కర్రి ఏసు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎంపీ కనుమూరి కాళ్లకు నమస్కరించిన మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు, జూలై 4,మనం ప్రతి నిధి :** మాజీ ఎంపీ, మాజీ టీటీడీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనుమూరి బాపిరాజు కాళ్లకు రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు నమస్కారం చేసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సంఘటన శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జరిగింది. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో పాల్గొనడానికి మాజీ మంత్రి బాపిరాజు పాలకొల్లు వచ్చారు. అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసే ముందు ఒకసారి, అలాగే కాస్మో కల్చరల్ కాంప్లెక్స్ భవనమునందు డాక్టర్ నిమ్మలకు సన్మాన కార్యక్రమంలో భాగంగా కూడా రెండవసారి మాజీ ఎంపీ బాపిరాజు కాళ్ళకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ విధంగా రెండుసార్లు మాజీ ఎంపీ బాపిరాజు కాళ్ళకు నమస్కరించడం మంత్రి నిమ్మల ఎంత ఎత్తు కు ఎదిగిన ఒదిగి ఉంటారని ఇది ఆయన సంస్కారానికి నిదర్శనమని పలువురు వ్యాఖ్యానించడం విశేషం.

# నలుపు రంగు ద్రాక్షలను తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..? ఆశ్చర్యపోతారు..!



సీజనల్‌గా మనకు లభించే పండ్లను తినడంతోపాటు మార్కెట్‌లో ఎక్కువగా లభించే పండ్లను కూడా తరచూ తింటుండాలి. అలా తింటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఇక మార్కెట్ లో మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉండే పండ్లలో ద్రాక్ష పండ్లు కూడా ఒకటి. వీటిలో పలు రకాలు ఉంటాయి. కానీ నలుపు రంగు ద్రాక్షలను తినడం వల్ల మనకు ఎక్కువ మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నలుపు రంగు లేదా పర్పుల్ రంగులో ఉండే ద్రాక్షల్లో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ ద్రాక్ష పండ్లలో ఆంథో సయనిన్స్ ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. నలుపు రంగు ద్రాక్షలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక వ్యాధుల నుంచి బయట పడవచ్చని వారు అంటున్నారు. ఈ ద్రాక్షలను కచ్చితంగా రోజూ తినాలని వారు చెబుతున్నారు.

**పోషకాలు అధికం..**

నలుపు రంగు ద్రాక్షలను ఒక కప్పు మోతాదులో తింటే సుమారుగా 90 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 24 గ్రాములు, ఫైబర్ 1 గ్రాము, ప్రోటీన్లు 1 గ్రాము, విటమిన్లు సి, కె, ఎ, బి6, పొటాషియం, మాంగనీస్, కాపర్, ఐరన్, క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ వంటి అనేక పోషకాలు లభిస్తాయి. అలాగే నలుపు రంగు ద్రాక్ష పండ్లలో ఫైటో న్యూట్రియెంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, రెస్వెరెట్రాల్, ఆంథో సయనిన్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ మనకు భిన్న రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. నలుపు రంగు ద్రాక్ష పండ్లలో ఉండే ఆంథో సయనిన్స్ మన శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గి శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్ రాదు.

**కొలెస్ట్రాల్ తగ్గుతుంది..**

నలుపు రంగు ద్రాక్ష పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు అయిన రెస్వెరెట్రాల్, ఆంథో సయనిన్స్, ఫ్లేవనాయిడ్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. అలాగే ఈ పండ్లలో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. హైబీపీ ఉన్నవారికి నలుపు రంగు ద్రాక్షలు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటుంటే బీపీ నియంత్రణలో ఉంటుంది. ఈ ద్రాక్షల్లో ఉండే రెస్వెరెట్రాల్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలను రక్షిస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. మెదడుకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

**షుగర్ లెవల్స్‌కు చెక్..**

ఆకుపచ్చ రంగు ద్రాక్షలను తింటే షుగర్ లెవల్స్ పెరుగుతాయి. కానీ నలుపు రంగు ద్రాక్ష ఇందుకు వ్యతిరేకంగా పనిచేస్తుంది. ఈ ద్రాక్షల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఈ ద్రాక్షలను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఈ ద్రాక్షల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు నిరభ్యంతరంగా నలుపు రంగు ద్రాక్షలను తినవచ్చు. దీంతో షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. నలుపు రంగు ద్రాక్షల్లో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి కూడా అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం రోగాల బారి నుంచి సురక్షితంగా ఉంటుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. నలుపు రంగు ద్రాక్షలను ఆహారంలో భాగం చేసుకుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఇలా ఈ ద్రాక్షలతో మనం ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

# మాజీ ఎంపీ గీత రమణక్కపేట పర్యటన

**యు. కొత్తపల్లి జూన్ 4 (మనం న్యూస్) :** కాకినాడ మాజీ ఎంపీ వంగా గీత శుక్రవారం రమణక్కపేట గ్రామంలో పర్యటించారు గ్రామస్తులు నిర్వహించిన చండీయాగంలో పాల్గొని ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు కానాల సుదర్శన్, కారే శ్రీనివాస్, జడ్పిటిసి గుప్పల తులసి కుమార్, కాజులూరు నేరేల రెడ్డి, జ్యోతుల బాబులు, వాణి, ఎరకం ప్రసాద్ రెడ్డి, శక్తి లోవ మాజీ సర్పంచ్ మెరుగు ఆనందరావు, కాళ్ల గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# : ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో మరిన్ని మెరుగైన సేవలు.....

### ఆసుపత్రి నూతన భవన పనులను పరిశీలించిన మంత్రి రామానాయుడు.



**పాలకొల్లు, జూలై 4,మనం ప్రతి నిధి :** పాలకొల్లులో ఇమిడి సత్యనారాయణ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో కార్పొరేటర్ స్థాయికి మించి మెరుగైన వైద్య సేవలు అందుతాయని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను ఈసీఎల్ సంస్థ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో 50 పడకల ఆసుపత్రి ను వంద పడకల స్థాయికి పెంచడంతోపాటు నూతన భవనానికి 12.60 కోట్లు నిధులు తీసుకువచ్చానన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రెండేళ్లలో పూర్తి కావలసిన పనులు ఐదేళ్లలో పూర్తికాకపోగా జరిగిన పనులు పూర్తిగా నాశరకంగా జరిగాయని, ప్రారంభోత్సవం జరగకముందే బీటలు తీసి వర్షం నీరు సైతం లీక్ అవుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ఆ పనులను సరి దిద్దుతూ త్వరలో ప్రారంభం జరుపుకునేలా పనులను వేగవంతం చేశామన్నారు. అందులో భాగంగా ఈసీఎల్ సంస్థను సి ఎస్ ఆర్ నిధులు మంజూరు కోరగా పనులు పరిశీల నిమిత్తం సంస్థ ప్రతినిధులు వచ్చారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ యర్రా మాధురి, నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రాష్ట్ర కార్యదర్శి పిచ్చెట్టి బాబు పట్టణ అధ్యక్షులు జీవీ మల్లంపల్లి పకీర్ బాబు బిరుదుకోట సామ శేఖర్ కర్నేన నాయుడు పొట్నూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు అల్లూరి

### మంత్రి నిమ్మల రామానాయుడు



**పాలకొల్లు, జూలై 4,మనం ప్రతి నిధి :** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వీరోచిత పోరాటం, ఆయన చేసిన త్యాగం పట్ల ఆకర్షితుడయానని, ఆయన పోరాటం భావితరాలకు తెలియాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో అల్లూరి సీతారామరాజు 128వ జయంతోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఏడాది పాటు నిర్వహించి క్షత్రియ పెద్దలను సన్మానించడం జరిగిందని తెలిపారు. అల్లూరి పోరాట పట్టిన భావే తరాలకు తెలియాలనే ఉద్దేశంతో అల్లూరి విగ్రహం గాంధీ బొమ్మ సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. సీతారామరాజు సేవలను మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ ఏఎంసీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు,పి రామ భద్ర రాజు, గొట్టు ముక్కల సూర్య నారాయణ రాజు,కె. వి. కృష్ణ వర్మ తదితరులు కొనియాడారు.

# పోలవరంలో ఘనంగా స్వర్గీయ వంగవీటి రంగా జయంతి వేడుకలు..



**పోలవరం, జులై 4 (మనం న్యూస్):** పోలవరం మండలంలో నూతన గూడెం ఏటిగట్టు వద్ద శుక్రవారం స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలను రంగామిత్ర మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రంగా విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, యువకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం మండల పరిషత్ అధ్యక్షులు సుంకర వెంకటరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి రంగా ఒక వర్గానికి, ఒక మతానికి చెందిన నాయకుడు కాదని పేదల పాలిట పెన్నిధి,బడుగు బలహీనవర్గాలఆశాజ్యోతిఅన్నారు.వంగవీటి రంగా పేద ప్రజల కోసం నిరంతరం పోరాడారన్నారు. పేదల అభివృద్ధికి ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని,సమాజాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గుణపర్తి చిన్ని, కొణతాల ప్రసాద్, బిజెపి నాయకులు కరిబండి నాగరాజు, వైసిపి నాయకులు బుగ్గ మురళీకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులుపాదం ప్రసాద్, కుంచే దొరబాబు, ఆకుల రాజా, వంగవీటి రంగ యువత కొణతాల సురేష్, సిద్ధన వెంకటరత్నం, సిద్ధన రామకృష్ణ, జల్లేపల్లి రాజా, తదితరులు పాల్గొన్నారు..

# కమిషనర్ కి సమ్మె నోటీస్ అందజేసిన కార్మికులు



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 4 (మనం న్యూస్) :** జంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ వెంకటరమణకు శుక్రవారం ఏఐటీయూసీ మండల కార్యదర్శి కుంచె వసంతరావు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేశారు వసంతరావు మాట్లాడుతూ కార్మి కర్షక ప్రజా వ్యతిరేకత విధానాలు విడనాడాలని కోరారు 15న చలో విజయవాడ కార్యక్రమానికి ఇంజనీరింగ్ కార్మికులు రవాలన్నారు ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు

# పేద ప్రజల ఆశాజ్యోతి వంగవీటి

### మంత్రి డాక్టర్ నిమ్మల



**పాలకొల్లు, జూలై 4, మనం ప్రతినిధి :** పేద ప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహన్రంగా అని రాష్ట్ర జలవణరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మారుతి సెంటర్లో వంగవీటి మోహన్రంగా విగ్రహానికి, మోహన్రంగా జయంతిని పురస్కరించుకుని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడారు. పేద ప్రజలకు ఆయన ఎంతో అండగా నిలిచారని మోహన్ రంగా సేవలను మంత్రి నిమ్మల కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ అంగర, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాబ్జి,కూటమి నాయకులు కపర్థి, బోనం వెంకట నర్సియ్య, తుల రామలింగేశ్వరరావు, కార్యకర్తలు, వైసిపి నాయకులు నాగబాబు, తాతాజీ, గోవిందరాజులు నాయుడు, కాపు సంఘం నాయకులు వంగ నరసింహారావు, ఎర్రంశెట్టి వెంకటరత్నం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఒప్పో ఇండియా నుంచి రెనో14 సిరీస్




**గాంధీనగర్ జూలై 4 మనం న్యూస్:** ఒప్పో ఇండియా రెనో14 సిరీస్‌ను ప్రారంభించింది. ప్రతి ఫీచర్‌లో పనితీరు, శక్తి, ఖచ్చితత్వాన్ని కోరుకునే వినియోగదారులకు పూర్తి స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని అందిస్తుంది. రెనో14, రెనో14 ప్రోతో, ఒప్పో వినియోగదారులు తమ జీవితాలను ఎలా సంగ్రహించాలో, సవరించాలో, పంచుకోవాలో మారుస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లు లాస్‌లెస్ 3.5 ఎక్స్ ఆప్టికల్ జూమ్ ప్లస్ 120 ఎక్స్ వరకు డిజిటల్ జూమ్, అధునాతన ఏఐ ఎడిటింగ్ సాధనాలు, నీటి నిరోధక మన్నికను ప్రతి జీవనశైలికి అనుగుణంగా శక్తివంతమైన ఆల్-రౌండర్‌గా అనుసంధానిస్తాయి. వినియోగదారులు మొదటి అమ్మకాల కాలంలో రూ. 34,200 నుండి ప్రారంభమయ్యే రెనో14 సిరీస్‌ను నికర ప్రభావవంతమైన ధరగా పొందవచ్చు.

# తెలుగు జాతి ఖ్యాతి, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు

:రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

మన్యం వీరుడు అల్లూరి స్వగ్రామం పాండ్రంగిలో అడుగుపెట్టడం పూర్వజన్మ సుకృతమని వెల్లడి

అల్లూరి నడయాడిన ప్రాంతాలను అద్భుత పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని హామీ

అల్లూరి పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యతను నెరవేరుస్తామని వెల్లడి

విశాఖను టూరిజం, కల్చర్, సినిమా హబ్ గా తీర్చిదిద్దుతామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం

పాండ్రంగిలో అల్లూరి జయంతి వేడుకను స్వయంగా నిర్వహించిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ప్రశంసించిన మంత్రి దుర్గేష్







**విశాఖపట్నం, పాండ్రంగి జూలై 4 మనం న్యూస్** : ఆంగ్లేయులపై స్వాతంత్ర్య సమరాన్ని సాగించిన మన్యం వీరుడు, పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు ఆలోచనలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అట్టడుగు వర్గాలను సమున్నత స్థానంలోకి తీసుకురాగలగడమే మనమిచ్చే ఘననివాళి అవుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం విప్లవ జ్యోతి అల్లూరి స్వగ్రామం పాండ్రంగిలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అల్లూరి సీతారామరాజు నడయాడిన ప్రాంతాలను చిరస్థాయిగా నిలిచేలా, స్మారక కార్యక్రమాలు చేసుకునేలా స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఇచ్చిన ప్రతిపాదనలను పర్యాటక శాఖ పరిగణలోకి తీసుకొని తగు చర్యలు తీసుకుంటుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.గడిచిన ఐదేళ్ల కాలంలో పర్యాటక రంగం ప్రగతికి నోచుకోలేక కుంటుపడిందన్నారు. విశాఖను టూరిజం హబ్ గా, టూరిజం సర్క్యూట్ గా చేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ క్రమంలో పలు పర్యాటక కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. అల్లూరి సీతారామరాజు పుట్టిన ప్రాంతాన్ని, అనంత పద్మనాభ స్వామి దేవాలయాన్ని, విజయనగర శ్రీకృష్ణదేవరాయలు స్థూపాన్ని, స్థానికంగా ఇంకా కొన్ని ప్రాంతాలను కలుపుకొని టూరిజం సర్క్యూట్ గా చేస్తామన్నారు. అల్లూరి జన్మస్థలాన్ని చూడ్డానికి వచ్చే పర్యాటకుడు ఆయన సమాధితో పాటు ఆయన నడయాడిన ప్రాంతాలను, అదే విధంగా ఆ చుట్టుప్రక్కల పర్యాటక ప్రాంతాలని సైతం సందర్శించేలా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలు చేస్తామన్నారు. తొట్లకొండ, బావికొండ, బొజ్జనకొండ తదితర బౌద్ధారామాలను బుద్ధిస్ట్ సర్క్యూట్ గా ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ అంశంపై కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తో మాట్లాడామన్నారు. రాష్ట్రం పట్ల ఆయన ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పర్యాటక ప్రాజెక్టులను రాష్ట్రానికి కేటాయించిందన్నారు. అందులో భాగంగానే సింహాచలం క్షేత్రం అభివృద్ధి చేస్తున్నామన్నారు. దాంతో పాటు ప్రస్తుతం వచ్చిన ప్రతిపాదనలకు సమగ్ర డీపీఆర్ రూపొందించి ఈ ఆర్థిక సంవత్సరంలోనే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు.

తొలినాటి స్వాతంత్ర్య సమరయోధుడికి ప్రాణప్రతిష్ట జరిగిన ప్రాంతంలో అడుగుపెట్టడం అదృష్టంగా భావిస్తున్నాను: మంత్రి కందుల దుర్గేష్

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పాండ్రంగి గ్రామానికి రావడం ఇదే తొలిసారి అన్నారు. తొలి నాటి స్వాతంత్ర్య సమరయోధుడికి పురుడు పోసిన ప్రాంతానికి, ప్రాణప్రతిష్ట జరిగిన స్థలానికి రావడం అద్భుత ఘట్టంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు నడయాడిన ప్రాంతంలో తాను నిలబడి మాట్లాడటం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. పరపీడనలో, పరాయిపాలనలో మగ్గుతున్న భారతమాత దాస్యశృంఖలాలను చేధించడానికి తమ అసువులు బాసిన అనేక మంది త్యాగమూర్తుల త్యాగాల ఫలితంగా మనం నేడు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నామన్నారు. సర్వసత్తాక, సామ్యవాద, గణతంత్ర, లౌకిక, ప్రజాస్వామిక దేశంగా ప్రపంచం ముందు నిలబడగలిగామని గుర్తుచేశారు.ఆ స్వేచ్ఛా వాయువులు పీల్చడానికి అవకాశం కల్పించిన మహానుభావులను మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాంటి వారిని ప్రాతఃస్మరణీయులు అంటారని పేర్కొన్నారు. అందులో తొలినాటి స్వాతంత్ర్య సమరయోధుడిగా, మానవ హక్కులు కాపాడిన నాయకుడిగా చెప్పు కోవాల్సిన వ్యక్తి, మన్యంవీరుడు మన అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. మానవ హక్కులు,దళిత, గిరిజన హక్కుల గురించి మాట్లాడుతున్నామంటే దానికి కారణం అల్లూరి సీతారామరాజు అని నేపథ్యాన్ని వివరించారు. మన్యం ప్రాంతంలో గిరిజనులను సమీకరించి సాయుధ పోరాటం చేసి బ్రిటీషర్లపై పోరాడి భారతదేశం స్వాతంత్ర్యం అర్జించడానికి కారణమయిన మహోన్నత వ్యక్తి అల్లూరి అన్నారు. ఆ సాయుధ పోరాట పటిమ నేటికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు.25 ఏళ్ల వయస్సులోనే ఉద్యమం మొదలుపెట్టి బ్రిటీష్ పాలకులను గడగడలాడించి రెండేళ్ల అనంతరం పరిసమాప్తం చెందారని వివరించారు.గొరిల్లా యుద్ధరీతుల్లో ఆరితేరిన మహామనిషి అల్లూరి అన్నారు. అల్లూరి తాను బతకాలని అనుకుంటే బ్రిటీష్ వారికి దొరికేవాడు కాదని వివరించారు. తన ప్రజల మాన, ప్రాణాలను కాపాడటం కోసం తుపాకీకి గుండె చూపించి వీరమరణం పొందిన మహనీయుడు, త్యాగశీలి మన అల్లూరి అని పేర్కొన్నారు. ఆయన త్యాగనిరతిని, జీవనవిధానాన్ని చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం అర్జించి పెట్టిన కారణజన్ములను మననం చేసుకునేలా రాష్ట్ర పండుగగా కార్యక్రమాలు నిర్వహణ:మంత్రి దుర్గేష్

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచనలతో స్వాతంత్ర్య సిద్ధికి కారణమైన గొప్ప గొప్ప మహానుభావులను మననం చేసుకునేలా రాష్ట్ర పండుగగా కార్యక్రమాలు జరపాలని నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలో ఉదయం కృష్ణదేవిపేటలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. మన్యం వీరుడు, పోరాట యోధుడు అల్లూరి స్వగ్రామంలో ఆయనకు ఘనమైన వేడుక నిర్వహించి మననం చేసుకోవాలన్న ఉద్దేశంతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తుండటం సంతోషమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును అభినందించారు.రాజకీయాల్లో ఉంటూ ప్రజాసేవ చేసే తాము అల్లూరి త్యాగనిరతి నుండి, జీవన విధానం నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలోకి తీసుకువస్తే శాంతియుత సమాజస్థాపన జరుగుతుందన్నారు.

విశాఖ గొప్ప నగరం..రాబోయే రోజుల్లో అద్భుత కేంద్రంగా తీర్చిదిద్దుతాం:మంత్రి దుర్గేష్

ప్రకృతి రమణీయతకు చిరునామ విశాఖపట్టణం అని యావత్ లోకానికి తెలుసని మంత్రి దుర్గేష్ అన్నారు. సుదీర్ఘ సముద్రతీరం, అటవీ ప్రాంతం, సుందర భవనాలు, సహజమైన ఓడరేవు, అద్భుత ప్రకృతి రమణీయ దృశ్యాలు కలగవలసిన విశాఖ లాంటి గొప్ప నగరం దేశంలో మరెక్కడా లేదన్నారు. పర్యాటక రంగంలో విశాఖను అద్భుత కేంద్రంగా చేయాలని నిర్ణయించామన్నారు.

ఏపీలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి చర్యలు:మంత్రి దుర్గేష్

రాష్ట్ర విభజన జరిగిన అనంతరం తెలంగాణలోనే సినిమా స్టూడియోలు ఉండిపోయాయని మంత్రి దుర్గేష్ అన్నారు. షూటింగ్ లు మాత్రం ఏపీలో జరుగుతున్నాయని వెల్లడించారు. సినిమాకు సంబంధించిన రెవెన్యూ కూడా ఏపీ నుండే అధికంగా వస్తుంది కానీ అది తెలంగాణ ప్రభుత్వానికి ఉపయోగపడుతుందన్నారు. ఏపీలోనే చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చేస్తే స్థానికంగా స్టూడియోలు, రీరికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్లు ఏర్పాటు చేసుకోగలగాలన్నారు. అందుకు విశాఖ అనువైన ప్రాంతమన్నారు.విశాఖపట్టణం నగరాన్ని పర్యాటక, సాంస్కృతిక, సినిమా రంగం పరంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు.తద్వారా తెలంగాణకు ధీటుగా చలన చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. తెలంగాణ తరహా ఏపీలో ఫిల్మ్ కల్చరల్ సెంటర్ (ఫిల్మ్ నగర్) కేఎస్ రామారావు, కళ్యాణ్, గంటా శ్రీనివాసరావుల కృషితో ఏర్పడిందన్నారు. బౌద్ధారామాల సమీపంలో ఈ ప్రాంతం ఉండటం వల్ల దానికి సంబంధించిన భూముల కేటాయింపు విషయంలో సమస్యలు తలెత్తాయన్నారు. దాన్ని మరో ప్రదేశానికి మార్చారన్నారు. ఫిల్మ్ నగర్ కు కేటాయించిన ల్యాండ్ కు సంబంధించిన లీజు పీరియడ్ ను పర్యాటక రంగంలో ఇచ్చే తరహా 66 ఏళ్లు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ అంశంపై రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో చర్చించి తదుపరి కేబినెట్ లో ఆమోదించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే విశాఖ అనువైన ప్రాంతమని, ప్రత్యేకించి భీమిలి అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. విప్లవయోధుని స్ఫూర్తిని గుర్తుచేశాయి. కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మాజీ మంత్రి అప్పల నరసింహరాజు , భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సందీప్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పరుశరామరాజు, ఆర్డీవో, సాంస్కృతిక, పర్యాటక శాఖ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నార

